# ఎలగందల్ టైమ్స్

సంపుటి: 02
సంచిక: 301


ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | ఆదివారం 04, మే 2025


## విద్యార్థులకు నాణ్యమైన యూనిఫామ్ అందించాలి



3





# స్మార్ట్ నుంచి వరెస్టుకు

- అధ్వాన్నంగా కరీంనగర్ బల్దియా
- నిధుల లేమితో అభివృద్ధికి గ్రహణం
- లైట్లు వెలగక అంధకారం
- కదలని డంప్ యార్డు ఫైల్
- సమీక్షలతో కమిషనర్ కాలయాపన

స్మార్ట్ సిటీగా ఘనత వహించిన కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఇప్పుడు వరెస్టు సిటీగా మారుతోందా అంటే నగర ప్రజలు ముక్తకంఠంతో అవుననే అంటున్నారు. దశాబ్దకాలం ఏకబిగిన అభివృద్ధితో నిత్యం ఉరుకులు, పరుగులు, హడావుడి వాతావరణం కనిపించిన నగరంలో ఇప్పుడు ఒక్కసారిగా స్తబ్దత ఆవరించింది. పాలకవర్గ పదవీకాలం ముగియడంతో రాజకీయ కార్యకలాపాలు ఒక్కసారిగా తగ్గిపోగా.. పెత్తనం చెలాయించే వారు లేక.. అడిగే వారే కానరాక అధికారులు ఇదే అదునుగా స్వంత కార్యకలాపాలకే ప్రాధాన్యతనిస్తూ నగరపాలక సంస్థ నిర్వహణను అటకెక్కించారు. ఫలితంగా నగరపాలక సంస్థ పాలనా వ్యవహారాల్లో ఒకవైపు అవినీతి.. మరోవైపు అంతులేని నిర్లక్ష్యం కనబడుతున్న తీరుపై నగర ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీ పథకం కింద మంజూరు చేసిన నిధులతో కోట్లాది రూపాయలతో చేపట్టిన పనులను కొనసాగించడానికి మున్సిపల్ యంత్రాంగం శ్రద్ధ చూపకపోవడంతో స్మార్ట్ సిటీ వ్యవహారమంతా మున్నాళ్ళ ముచ్చటగా మారుతోంది.

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్

### నిధుల కొరత..

స్మార్ట్ సిటీ పథకం కింద పనులు జరిగినంత కాలం అధికారులు హడావుడి చేశారు. అయితే ఆ పథకం సంబంధించిన పనులు మినహాయిస్తే జనరల్ ఫండ్ నుంచి అభివృద్ధి పనులు చేపట్టడానికి నిధులు లేకపోవడంతో కొత్త పనులు చేపట్టలేక చేతులెత్తేశారు. 15 వ ఆర్థిక సంఘం, సీఎం హామీ పథకం కింద నిధులతో మినహాయిస్తే కొత్తగా జరుగుతున్నవేవీ లేవు. సుడా కింద మాత్రమే ప్రస్తుతం నగరంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు జరుగుతున్నాయే తప్ప మున్సిపల్ పరంగా చేపట్టడం లేదని చెబుతున్నారు. మున్సిపల్ ఆదాయం కార్పొరేషన్ నిర్వహణకే బొటాబొటీగా మారడంతో అభివృద్ధికి సంబంధించి అధికార యంత్రాంగం ప్రత్యామ్నాయ ఆలోచనలు కూడా చేయకుండా మిన్నకుండిపోయారు. మరోవైపు పెండింగ్ బిల్లులు మంజూరీ కూడా జరగకపోవడంతో కాంట్రాక్టర్లు నిత్యం ఆందోళన చెందుతున్నా ఇక్కడ పట్టించుకున్న వారే లేకుండాపోయారు.

2



# పురుమల్ల తప్పేమీ లేదు

- పీసీసీ చీఫ్‌కి కరీంనగర్ నేతల ఫిర్యాదు
- దాడి చేసిన వారిపై చర్యలకు డిమాండ్

(కరీంనగర్,ఎలగందల్ టైమ్స్)

కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి పురుమల్ల శ్రీనివాస్ డీసీసీ సమావేశంలో చేసిన తప్పేమీ లేదని.. కావాలని ఆయనను ఇబ్బంది పెట్టడానికే దాడి చేశారంటూ కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ నేతలు పలువురు స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం కాంగ్రెస్ నేత సర్దార్ అమన్ జిత్ సింగ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్ కు తరలివెళ్ళి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారందరూ ముక్తకంఠంతో పురుమల్లపై జరిగిన దాడిని ఖండించారు. ఈ ఘటనపై విచారణ కోరుతూ బొమ్మ మహేష్ కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకర్గ ఇన్ చార్జి పురుమల్ల శ్రీనివాస్ పై ముఖ్య నేతల సమక్షంలోనే దాడి జరగడం అన్యాయమని.. కావాలని కుట్ర పూరితంగా ఆయనను వేధిస్తున్నారంటూ వారు వాపోయారు. దాడి జరిగిన సమయంలో ఏం జరిగిందో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ కి నేతలు పూర్తి వివరాలు అందించారు. దీనిపై స్పందించిన పీసీసీ చీఫ్ సానుకూలంగా స్పందించి ఘటనపై విచారణ జరిపి పార్టీ తరఫున తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇకముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని .. అందరూ పార్టీ కోసం పని చేయాలని హితవు చెప్పారు. ఇలాంటి దాడులు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

5

2

## రండి.. దరఖాస్తు చేసుకోండి..

- నేడు కాంగ్రెస్ పదవులకు నామినేషన్లు
- నగర, బ్లాక్, గ్రామ పదవులకు స్వీకరణ

హాజరవుతున్న పరిశీలకులు

# స్మార్ట్ నుంచి వరెస్టుకు..

- అధ్వాన్నంగా కరీంనగర్ బల్దియా
- నిధుల లేమితో అభివృద్ధికి గ్రహణం
- లైట్లు వెలగక అంధకారం
- కదలని డంప్ యార్డు ఫైల్
- సమీక్షలతో కమిషనర్ కాలయాపన

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

స్మార్ట్ సిటీగా ఘనత వహించిన కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఇప్పుడు వరెస్టు సిటీగా మారుతోందా అంటే నగర ప్రజలు ముక్తకంఠంతో అవుననే అంటున్నారు. దశాబ్దకాలం ఏకబిగిన అభివృద్ధితో నిత్యం ఉరుకులు, పరుగులు, హడావుడి వాతావరణం కనిపించిన నగరంలో ఇప్పుడు ఒక్కసారిగా స్తబ్దత ఆవరించింది. పాలకవర్గ పదవీకాలం ముగియడంతో రాజకీయ కార్యకలాపాలు ఒక్కసారిగా తగ్గిపోగా.. పెత్తనం చెలాయించే వారు లేక.. అడిగే వారే కానరాక అధికారులు ఇదే అదునుగా స్వంత కార్యకలాపాలకే ప్రాధాన్యతనిస్తూ నగరపాలక సంస్థ నిర్వహణను అటకెక్కించారు. ఫలితంగా నగరపాలక సంస్థ పాలనా వ్యవహారాల్లో ఒకవైపు అవినీతి.. మరోవైపు అంతులేని నిర్లక్ష్యం కనబడుతున్న తీరుపై నగర ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీ పథకం కింద మంజూరు చేసిన నిధులతో కోట్లాది రూపాయలతో చేపట్టిన పనులను కొనసాగించడానికి మున్సిపల్ యంత్రాంగం శ్రద్ధ చూపకపోవడంతో స్మార్ట్ సిటీ వ్యవహారమంతా మున్నాళ్ళ ముచ్చటగా మారుతోంది.

### చీకటి పడితే చాలు..

నిన్నటి వరకు సాయంత్రమైతే చాలు నగరమంతా వెలుగు జిలుగులతో జిగేలుమనేది. ఏ వీధి వైపు వెళ్ళినా వీధులన్నీ పెద్ద పెద్ద నగరాలకు తీసిపోని రీతిలో వెలుగులతో కనిపించేవి. నగరంలోని పొలిమేర నుంచి శివారు వరకు .. చుట్టు పక్కల గ్రామాలను కలుపుకొని కూడా స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా స్ట్రీట్ లైట్లను పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. లైట్ వెలగడం లేదనే ఫిర్యాదు వచ్చిన వెంటనే మరమ్మతు చేసి మరొకటి అమర్చేవారు. ప్రత్యేకంగా సిబ్బందిని కూడా నియమించారు. అయితే కాంట్రాక్టర్ కు బకాయిలు కోట్ల రూపాయలకు చేరుకోవడంతో లైట్ల సరఫరాను నిలిపివేసి చేతులెత్తేశారు. దీంతో మెల్లమెల్లగా నగరంలోని అనేక వీధులు అంధకారానికి చేరుకుంటున్నాయి. ప్రధాన రోడ్లకు కూడా ఇదే పరిస్థితి నెలకొంటున్నా అధికారులు మాత్ర ప్రత్యామ్నయం గురించి ఆలోచన చేయకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్థానిక మాజీ కార్పొరేటర్లు అధికారులకు ఫిర్యాదు చేస్తే స్టాకు లేదు.. వస్తే పంపిస్తామనే నిర్లక్ష్యం సమాధానమే వస్తుండటంతో అన్ని రాజకీయ పార్టీల నేతలు తలలు పట్టుకుంటున్నారు.

### నిధుల కొరత..

స్మార్ట్ సిటీ పథకం కింద పనులు జరిగినంత



కాలం అధికారులు హడావుడి చేశారు. అయితే ఆ పథకం సంబంధించిన పనులు మినహాయిస్తే జనరల్ ఫండ్ నుంచి అభివృద్ధి పనులు చేపట్టడానికి నిధులు లేకపోవడంతో కొత్త పనులు చేపట్టలేక చేతులెత్తేశారు. 15 వ ఆర్థిక సంఘం, సీఎం హామీ పథకం కింద నిధులతో మినహాయిస్తే కొత్తగా జరుగుతున్నవేవీ లేవు. సుడా కింద మాత్రమే ప్రస్తుతం నగరంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు జరుగుతున్నాయే తప్ప మున్సిపల్ పరంగా చేపట్టడం లేదని చెబుతున్నారు. మున్సిపల్ ఆదాయం కార్పొరేషన్ నిర్వహణకే బొటాబొటీగా మారడంతో అభివృద్ధికి సంబంధించి అధికార యంత్రాంగం ప్రత్యామ్నయ ఆలోచనలు కూడా చేయకుండా మిన్నకుండిపోయారు. మరోవైపు పెండింగ్ బిల్లులు మంజూరీ కూడా జరగకపోవడంతో కాంట్రాక్టర్లు నిత్యం ఆందోళన చెందుతున్నా ఇక్కడ పట్టించుకున్న వారే లేకుండాపోయారు.

### నత్తనడకన ఎల్ఆర్ఎస్ ఫైళ్ళ పరిష్కారం..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి ఎల్ ఆర్ ఎస్ పథకానికి అవకాశం కల్పించింది. దీంతో బల్దియా పరిధిలో 25 వేల పైచిలుకు దరఖాస్తులు వచ్చాయి. నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు సగం మేరకు కూడా ఫైళ్ళను పరిష్కరించడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయి. వేయి రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకున్న వారందరూ ఇటీవల ప్రభుత్వం ఫీజులు కట్టాలని సూచించడంతో ఆన్ లైన్ లో లక్షలాది రూపాయలు చెల్లించారు. అయితే ప్రొసీడింగ్స్ జారీలో కూడా తీవ్ర జాప్యంజరుగుతోంది. టౌన్ ప్లానింగ్ అధికారుల హస్తలాఘవంతో ఇందులోనూ గోల్ మాల్ జరుగుతోందంటూ పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి.

### కాగితాల్లోనే డంప్ యార్డు తరలింపు

యేటా ఆరు మాసాల పాటు కనీసం 10 నుంచి 20 డివిజన్ల ప్రజలకు నరకం చూపిస్తున్న డంప్ యార్డు తరలింపుకు ఇప్పటికీ అధికారులు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. వేసవి కాలం వస్తే చాలు ప్రజలు తీవ్ర అనారోగ్యాల పాలై ఇబ్బందులు పడుతున్నా స్పందించడం లేదు. ఇటీవల కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నగరానికి వచ్చిన సందర్భంగా స్వయంగా డంప్ యార్డు తరలింపుపై హామీ ఇచ్చి నెలలు దాటుతున్నా ఇప్పటి వరకు కనీసం అంచనాలు తయారు చేసే ఆలోచనలో కూడా మున్సిపల్ అధికారులు లేకపోవడం వారి బాధ్యతరాహిత్యానికి అద్దం పడుతోంది.

### స్తబ్దత.. నిర్లిప్తత...

బీఆర్ఎస్ పాలన కొనసాగినంత కాలం స్మార్ట్ సిటీ కింద పనులు కూడా హడావుడిగానే సాగాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అధికారుల తీరులో గణనీయమైన మార్పు మొదలైంది. మున్సిపల్ కార్పొరేషన్ లోని అన్ని విభాగాల్లోనూ అంతులేని నిర్లిప్తత నెలకొన్నది. ప్రజలకు సంబంధించిన ఏ ఒక్క అంశానికి కూడా ప్రాధాన్యత లభించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. శానిటేషన్,ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగాలన్నీ కూడా చేష్టలుడిగిపోయాయి. యంత్రాంగంపై ఎవరికీ అజమాయిషీ లేకుండాపోయింది. జిల్లా కలెక్టర్ స్పెషలాఫీసర్ గా ఉన్నా కూడా యంత్రాంగంలో చలనం లేకపోవడం సరైన పర్యవేక్షణ లేకపోవడమేననే అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది.

### సమీక్షలతో కమిషనర్ కాలయాపన...

ఐఎఎస్ అధికారి చాహత్ బాజ్ పేయి మున్సిపల్ కమిషనర్ గా రావడంతో నగరపాలక సంస్థ పనితీరు మరింత మెరుగుపడుతుందని అందరూ భావించారు. అయితే పాలకవర్గం ఉన్న సమ యంలో వారి సూచనల మేరకు .. ఆ తర్వాత నాటి నుంచి కేవలం సమీక్షలతోనే కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. సిబ్బంది పనితీరుపై ఎన్ని ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని చెబుతున్నారు. ఉదయం వేళల్లో రెండు, మూడు డివిజన్లలో పర్యటించి సాయంత్రం సమీక్షలు నిర్వహించి కమిషనర్ చేతులు దులుపుకుంటున్నారని.. దీంతో అధికార యంత్రాంగం కూడా ఇదే ఉత్తమంగా సరిపెట్టుకుంటున్నారని మున్సిపల్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. బల్దియాలోని ఏ విభాగంపై కూడా కమిషనర్ కు పట్టు లేదనే ఆరోపణలు వస్తున్నాయి. జిల్లా కలెక్టర్ నిత్యం జిల్లా స్థాయి కార్యకలాపాల్లో తలమునకలై ఉండటంతో బల్దియా వ్యవహారాలకు అధిక ప్రాధాన్యతనివ్వలేకపోవడం .. జిల్లా మంత్రులు కూడా బల్దియా గురించి పట్టించుకోకపోవడం... స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే విపక్షాలకు చెందిన వారు కావడంతో బల్దియా వ్యవహారాల్లో జోక్యం చేసుకో వడానికి ఆసక్తి చూపకపోవడంతో ఏడాదిన్నర క్రితం వరకు రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిన స్మార్ట్ సిటీ కాస్తా కేవలం అధికారుల బాధ్యతరాహిత్యంతో వరెస్టు సిటీగా రూపు దాల్చుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చీకటి పడితే చాలు నగరంలోని వీధులన్నీ అంధకారంలో మారి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఏ లైట్ ను అమర్చిన దాఖలాలు లేకపోవడం బల్దియా పనితీరుకు అద్దం పడుతోంది.



## మానవత్వం చాటిన జయపాల్ రెడ్డి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి మరోసారి మానవత్వం చాటుకున్నారు. తమ తండ్రిని బతికించుకోవడానికి ఇద్దరు చిన్నారులు పడుతున్న కష్టం చూసి చలించిపోయిన జయపాల్ రెడ్డి వారికి 10 వేల రూపాయల ఆర్థిక సాయం చేసి గొప్ప మనసును చాటుకున్నారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ గ్రామానికి చెందిన లక్ష్మినారాయణ మల్టీపుల్ ఆర్గన్ ఫెయిల్యూర్‌తో 12 సంవత్సరాల నుండి మంచానికే పరిమితం అయ్యాడు. ఆయన ఆరోగ్యం కోసం ఇళ్లు, బంగారం అమ్మి 15 లక్షలు ఆసుపత్రిలో ఖర్చు చేసారు. అప్పుల పాలు అయి డబ్బులు కట్టకపోవడంతో ఫైనాన్స్ వారు వారి ఇంటిని జప్తు చేయడం జరిగింది. దీంతో లక్ష్మినారాయణ భార్య మమత, ఇద్దరు ఆడ పిల్లలు ప్రవస్తి, ప్రశస్తి రోడ్డున పడ్డారు. ప్రస్తుతం ఆ నలుగురు కరీంనగర్ కిసాన్ నగర్‌లోని ఓ చిన్న రేకుల షెడ్డులో తలదాచుకుంటున్నా రు. ప్రస్తుతం లక్ష్మినారాయణ పరిస్థితి విషమంగా మారింది. చేతిలో చిల్లి గవ్వ లేదు. వారి బాధ తెలుసుకున్న కొత్త జయపాల్ రెడ్డి 10 వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. దీంతో ఆ కుటుంబ సభ్యులు కొత్త జయపాల్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యేలను కలిసినా తమను పట్టించుకోలేదని, కానీ కొత్త జయపాల్ రెడ్డి గుర్తించి సహాయం చేయడం సంతృప్తినిచ్చిందన్నారు.

## రండి.. దరఖాస్తు చేసుకోండి..

- నేడు కాంగ్రెస్ పదవులకు నామినేషన్లు
- నగర, బ్లాక్, గ్రామ పదవులకు స్వీకరణ

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

సంస్థాగత ఎన్నికల ప్రక్రియకు కాంగ్రెస్ పార్టీ రంగం సిద్ధం చేసింది. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ పదవులను ఆశిస్తున్న వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న పార్టీ పరిశీలకులు సమిండ్ల శ్రీనివాస్, రఘునాథ్ రెడ్డి ఆదివారం నగరానికి రానున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ పదవులకు సంబంధించిన ప్రక్రియను చేపట్టనున్నారు. ఈ మేరకు డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, అసెంబ్లీ ఇన్ చార్జి పురుమల్ల శ్రీనివాస్, నగర అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఈ సమావేశానికి హాజరుకానున్నారు. అసెంబ్లీ పరిధిలోని నగరపాలక సంస్థతో పాటు రెండు మండలాలు, రెండు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవులకు ఈ సందర్భంగా పార్టీ ఎన్నికల నియామావళి ప్రకారం పరిశీలకులు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అలాగే 60 డివిజన్ల నుంచి అధ్యక్ష పదవి కోసం ఐదుగురు చొప్పున... గ్రామాలకు ముగ్గురు చొప్పున, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం ఐదుగురు చొప్పున ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. అన్ని ప్రాంతాలకు సంబంధించి కార్యకర్తల సమక్షంలోనే వివాదాలకు తావు లేకుండా ఈ ప్రక్రియ నిర్వహించేందుకు రంగం సిద్ధం చేశారు. ఎన్నికలకు సంబంధించి ఇటీవలే పార్టీ నాయకత్వం విధివిధానాలను కూడా రూపొందించిన విషయం తెలిసిందే. 2017కు ముందు నుంచి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించిన వారికే పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని సూచిస్తూ పరిశీలకులకు సంస్థాగత నియామక బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు పరిశీలకులు సమావేశంలో ముందే ప్రకటించిన తర్వాతనే సీనియర్ కార్యకర్తల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారని తెలుస్తోంది.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**హుస్నాబాద్, ఎలగందల్ టైమ్స్:** మిర్జాపూర్ పిహెచ్‌సి శంకర కంటి ఆస్పత్రి నానక్ రామ్ గూడ హైదరాబాద్ సిద్దిపేట జిల్లా అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా సోమవారం మీర్జాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హుస్నాబాద్ మండలం పరిసర గ్రామాల పరిధిలోని గుర్తించబడిన కేటరాక్ట్ కేసుల స్క్రీనింగ్ మరియు ఆపరేషన్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మైమున తెలిపారు. అలాగే ఈ అవకాశాన్ని హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల ప్రజలు మరియు మండల పరిధిలోని 17 గ్రామాలలో గుర్తించబడిన ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కేటరాక్ట్ ఆపరేషన్లు చేయించుకోగలరని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మైమున విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన యూనిఫామ్ అందించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**తిమ్మాపూర్, ఎలగందల్ టైమ్స్:** రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందజేయనున్న యూనిఫామ్ నాణ్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యూనిఫామ్ కుట్టు మిషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా యూనిఫామ్ కుట్టు వేస్తున్న స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చే యూనిఫామ్ నాణ్యంగా కుట్టాలని అన్నారు. సౌకర్యంగా ఉండాలని, డబుల్ స్టిచ్ వేయాలని సూచించారు. నిర్ణయించిన ధర కంటే రెండు రూపాయలు అదనంగా చెల్లిస్తామని, నాణ్యతలో రాజీ పడొద్దని అన్నారు. సకాలంలో యూనిఫామ్ కుట్టుపని పూర్తి చేయాలని పేర్కొన్నారు. కుట్టు పని పూర్తి అయిన తర్వాత మండల సమాఖ్య అధ్యక్షురాలు ప్రతి యూనిఫామ్ క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. కొత్తపల్లి పరిధిలోని 13 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సంబంధించిన యూనిఫామ్ లు ఇక్కడ కుట్టిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్డిఏ పిడి వేణుమాధవ్ ఉన్నారు.

**ఇందిరమ్మ మోడల్ ఇల్లు పరిశీలన**

తిమ్మాపూర్ తహసిల్దార్ కార్యాలయంలో రూ. 5 లక్షల వ్యయంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇల్లును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. మండల కేంద్రాల్లో నిర్మిస్తున్న మోడల్ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ఇండ్ల నిర్మాణం ద్వారా లబ్ధిదారులు రూ.5 లక్షల వ్యయంలో ఇండ్లను ఎలా నిర్మించుకోవాలో ఒక ఆలోచనకు వస్తారని అన్నారు. ఈ మోడల్ ఇంటి నిర్మాణంతో లబ్ధిదారులు ఖర్చు విషయంలో నిర్దిష్ట అంచనాకు వస్తారని తెలిపారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయ ఆవరణలోని గ్రంథాలయాన్ని పరిశీలించారు. ఇక్కడ ఉన్న ఖాళీ భవనాల్లో అంగన్వాడీలు, క్యాంటీన్ వంటి ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యాలయ ఆవరణలో పచ్చదనం ఉట్టిపడేలా మొక్కలు పెంచాలని అన్నారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, గృహ నిర్మాణ సంస్థ పిడి గంగాధర్, తహసిల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

**నీట్ పరీక్ష ఏర్పాట్ల పరిశీలన**

ఎల్ఎండి కాలనీలోని కేంద్రీయ విద్యాలయంలో ఆదివారం జరగనున్న నీట్ పరీక్షకు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. పరీక్షకు హాజరైన విద్యార్థులకు త్రాగునీరుతో పాటు ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. అభ్యర్థుల ఐడి ప్రూఫ్ ను క్షుణ్ణంగా పరిశీలించాలని, పూర్తిగా తనిఖీ చేశాకే లోపలికి అనుమతించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో సిసి కెమెరాల పనితీరును మరోసారి చూసుకోవాలని ఆదేశించారు. ప్రశ్న, జవాబు పత్రాల తరలింపునకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, తహసీల్దార్ కర్ర శ్రీనివాసరెడ్డి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఆంజనేయులు ఉన్నారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ హైస్కూల్ కార్యవర్గం



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** స్థానిక కరినగరం పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ హైస్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు 2025-28 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గం శ్రీ సరస్వతీ విద్యాపీఠం ద్వారా ఎంపిక చేశారు. అధ్యక్షులుగా కరుణాకర్‌రావు, ఉపాధ్యక్షులుగా గోలి పూర్ణచందర్, కార్యదర్శిగా ఇంజినీర్ కోల అన్నారెడ్డి, సహాయ కార్యదర్శిగా కొత్తూరి ముకుందం, కోశాధికారిగా గట్టు రాంప్రసాద్, సభ్యులుగా నడిపెల్లి దీనదయాళ్, గట్టు శ్రీనివాస్, అప్పిడి వకుళాదేవి, సముద్రాల రాజమౌళి ఎంపికైనట్లు శ్రీ సరస్వతీ విద్యాపీఠం తెలంగాణ ప్రాంత కార్యదర్శి ముక్కాల సీతారాములు తెలిపారు. వీరి ఎంపికపై కరినగర్ విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, సమితి అధ్యక్షులు డా.చక్రవర్తుల రమణాచారి, కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, బుస్స శ్రీనివాస్, నిరంజనాచారి (ఆర్ఎస్ఎస్ జిల్లా సహ సంచాలక్), తాటి రాజేశ్వర్ రావు, డా.ఎలగందుల శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, బండి సంపత్, డా.సత్యవిద్యాసాగర్, డా.కిషన్ తదితరులు అభినందనలు తెలిపారు.



## విజేతలకు బహుమతుల ప్రదానం



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం 'వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ డే' సందర్భంగా విద్యార్థులకు 'పత్రిక స్వేచ్ఛపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం' అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వపు పోటీలను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా మీడియా పోషిస్తున్న పాత్ర చాలా గొప్పదని, అలాగే మీడియాకు ఉన్నటువంటి ప్రాథమిక హక్కులను కాపాడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పత్రిక ప్రపంచానికి లాభాలు, నష్టాలు ఉన్నాయని, వాటిని గ్రహించుకుంటూ పత్రికా రంగం ముందుకు వెళ్లాలని సూచించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ ఏసిఓ బి.సంపత్ కుమార్, ఏవో బి.శ్రవణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ధనపురి సాగర్, బైరం మహేష్ పాల్గొన్నారు.



## బైపాస్ రోడ్డు నుంచి డంపు యార్డును తరలించాలి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ నగర శివారు బైపాస్ రోడ్‌లోని డంపు యార్డును తరలించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని, డంప్ యార్డ్ నుంచి వచ్చే పొగను వెంటనే ఆర్పివేయాలని కోరుతూ సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయ ముట్టడి నిర్వహించడం జరుగుతుందని, దీనిలో వందలాదిగా ప్రజలు తరలి రావాలని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు ఒక సంయుక్త ప్రకటనలో నగర ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజులు మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో ఉన్నటువంటి బైపాస్ రోడ్ లో గల డంప్ యార్డు వల్ల నగరంలోని దాదాపు పది డివిజన్లలో ముఖ్యంగా కోతిరాంపూర్,అలకాపురి, హనుమన్ నగర్ ,గణేష్ నగర్,లక్ష్మీ నగర్ హౌసింగ్ బోర్డు,కట్టరాంపూర్, పోచమ్మ వాడ, శాషామహల్, మారుతి నగర్, అలుగునూర్, బొమ్మకల్ ప్రజలకుఎండాకాలంలో మంటలు అంటుకుని పొగ రావడం వల్ల వాయు కాలుష్యం నెలకొని చాలామంది ప్రజలు శ్వాసకోశ ఇబ్బందులతో హాస్పిటల్ ల పాలవుతున్నారని, గర్భిణతో ఉన్న స్త్రీలు ఈ పొగ పీల్చడం ద్వారా పుట్టే బిడ్డలకు కూడా ఇబ్బందులు జరుగుతున్నాయని కనీసం నగరపాలక అధికారులకు డంపు యార్డు తరలింపు పై ఆలోచన లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి డంప్ యార్డులో వస్తున్న మంటలను ఆర్పి వేయుటకు చర్యలు తీసుకోవాలని వెంటనే డంపింగ్ యార్డ్ ని ఇక్కడి నుంచి తరలించాలని డిమాండ్ చేశారు.

## డిగ్రీ పరీక్షలు వాయిదా పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోదా

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల లేక కళాశాలలు పరీక్షలు నిర్వహించలేక డిగ్రీ పరీక్షలు వాయిదా పడుతున్న విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఫీజు బకాయిలు విడుదల చేయడానికి ప్రభుత్వం ఎందుకు అంత నిర్లక్ష్యం చేస్తుందని, ప్రభుత్వంకి ఏం కావాలి అని కమీషన్లు రావనే ఫీజు బకాయిలు విడుదల చేయడం లేదా అని, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలపై రేవంత్ రెడ్డి మాట్లాడే మాటలకు పొంతన లేకుండా పోయిందని, ప్రభుత్వం వెంటనే డిగ్రీ పరీక్షలను నిర్వహించేల చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో విద్యార్థులను ఏకం చేసి రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి హెచ్చరించారు. కరీంనగర్ నగరంలోని స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో నిర్వహించిన సమావేశంలో మణికంఠ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల లేక పోవడం మూలంగా డిగ్రీ కళాశాల యాజమాన్యాలు సెమిస్టర్ పరీక్షలు నిర్వహించడం లేదన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టంపై ఆందోళనలు వద్దు

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టంపై కొందరు అపోహతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం విచారకరమని, అన్యాయానికి గురవుతున్న నిరుపేద ముస్లింలకు న్యాయం చేయడానికి మోడీ ప్రభుత్వం వక్ఫ్‌పై సవరణలు చేపడితే ఆ విషయంలో కొంతమంది పనిగట్టుకొని ముస్లిం సమాజాన్ని తప్పుదారి పట్టిస్తూ అనవసర రాద్ధాంతం చేస్తు పేద ముస్లింలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. శనివారం రోజున మానకొండూరు బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టంలో ఏ విషయంలో అన్యాయం జరిగిందో చెప్పకుండా, మొత్తం సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని కొందరు పనిగట్టుకుని రాద్ధాంతం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పేద ముస్లింల ఆస్తులను దోచుకుని, వక్ఫ్ బోర్డుతో ఇన్నేళ్లు అన్ని విధాల ప్రయోజనం పొందిన వారికి సవరణ చట్టం మింగుడు పడటం లేదని , అందుకే సవరణ చట్టాన్నివ్యతిరేకిస్తున్నారన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం సమాజ ప్రయోజనాల కోసమేనని , సవరణ చట్టం ద్వారా అనేక లాభాలు ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా అవినీతిపరుల నుంచి ఆస్తులను రక్షించేందుకు, పారదర్శకత, డిజిటలైజేషన్ , అవినీతికి అడ్డుకట్ట, అక్రమార్కులపై చర్యల తో పాటు సాధికారత అంశాలకు ప్రాధాన్యమిస్తూ మోడీ ప్రభుత్వం వక్స్ పై సవరణ (సంస్కరణ)లు చేపట్టిందన్నారు. అందులో భాగంగా వక్స్ కి చెందిన ప్రతి అంగుళాన్ని డిజిటలీకరణ చేసి పారదర్శకంగా బోర్డును నిర్వహించే వ్యవస్థ తీసుకువచ్చిందన్నారు. కబ్జాకు గురైన వక్స్ ఆస్తులను రక్షిస్తూ, కబ్జాదారుల భరతం పట్టే పని చేసిందన్నారు. వక్స్ బోర్డులో జరుగుతున్న దోపిడీని అడ్డుకట్ట వేయడానికి చర్యలు తీసుకుంటూనే, ముస్లిం మహిళలకు బోర్డులో ప్రాతినిధ్యం కల్పించారని, కుటుంబ వక్స్ లలో వారసత్వ హక్కులు లభించే విధంగా చట్టంలో మార్పులు జరిగాయని తెలిపారు. వక్స్ పై సవరణలు చేపట్టి ఎన్నో ఏళ్ల నిరీక్షణకు మోదీ సర్కార్ తెరదించిందన్నారు.





## ఎన్నికల హామీల అమలుకు పోరాడాలి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఎన్నికల హామీల అమలు కోసం గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు ప్రజల కోసం పోరాడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం రామడుగు గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సిపిఐ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అందులో భాగంగానే ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి కేంద్రంలో,రాష్ట్రంలో పాలన కొనసాగిస్తున్న వారిని హామీలను అమలు పరుచాలని సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేయాలని ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకాన్ని కలిగించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీల పేరుతో అర్హులైన వారికీ ఇండ్లు ఇవ్వకుండా సొంత పార్టీ కార్యకర్తలు రాజకీయం చేస్తున్నారని అన్నారు. రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా పేదలకు ఇండ్లు ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి గోడిశాల తిరుపతి గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మచ్చ రమేష్, మండల నాయకులు కీర్తి కుమార్, దాము భూమయ్య, యోగి బీరయ్య, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.



## వేచరేణి దోషులను కఠినంగా శిక్షించాలి

**దళిత సంఘాల నాయకుల డిమాండ్**

**హుస్నాబాద్, ఎలగందల్ టైమ్స్:** వేచరేణి గ్రామంలో దళిత యువకుడిపై విచక్షణా రహితంగా దాడి చేసిన మతోన్మాదులకు కఠిన శిక్ష విధించాలని దళిత సంఘాల నాయకులు లింగాల సాయన్న, ముక్కెర సంపత్ డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా చేర్యాల సమీపంలో ఇటీవల ఊపిరి అజయ్ అనే యువకుడు స్నానం చెయ్యకుండా గుడిలోకి వెళ్లాడని పలువురు వ్యక్తులు మూకుమ్మడిగా దాడి చేసి, గాయపరిచారు. శనివారం నాడు హుస్నాబాద్ లో విలేకరులతో మాట్లాడుతూ ఈ దుర్ఘటనను సాయన్న, సంపత్ లు తీవ్రంగా ఖండించారు. విచక్షణ లేకుండా బట్టలు ఊడదీసి, బూతులు తిడుతూ, నినాదాలు చేస్తూ, కట్టేసి కొట్టడం బాధాకరమని అన్నారు. ఇలా చట్టాన్ని చేతిలోకి తీసుకోవడం రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని అభిప్రాయపడ్డారు. అతన్ని శారీరకంగా, మానసికంగా హింసించారని, ఇది క్షమించారని నేరమని అన్నారు. ఇలాంటి దోషులను చట్టం కఠినంగా శిక్షించి, అమాయకులైన దళితులకు మనోధైర్యం అందించాలని వారు కోరారు.



## పారిశ్రామిక కంపెనీల్లో సమ్మె నోటీసులు

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లాలోని పారిశ్రామిక కంపెనీలో సమ్మె నోటీసులు సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు యాజమాన్యాలకు ఇవ్వడం జరిగినది. జిల్లాలోని రైస్ మిల్ యాజమాన్యాలు గ్రానైట్ యాజమాన్యాలు, హరిత బయో ప్రొడక్ట్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియా మిల్క్ డైరీ కరీంనగర్ పాల డైరీ నాగర్జున పాల డైరీ సీడ్ మిల్స్ అండ్ జిన్నింగ్ మిల్లులు, ఆటోమొబైల్ షోరూమ్స్ , డి మార్ట్ ఫ్లిప్కార్ట్ మోర్ సూపర్ మార్కెట్ తదితర షాపింగ్ మాల్ లో తదితర పారిశ్రామిక కంపెనీలో సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగినది. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ మే 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె 12 జాతీయ కార్మిక సంఘాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ఫెడరేషన్లు ఇతర స్వతంత్ర సంఘాల ఆధ్వర్యంలో కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, నిత్యావసర ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఫిక్స్ టర్మ్ అప్రెంటిస్ ట్రైన్లు వంటి రూపాల్లో పనిచేస్తున్న కార్మికులను ఎవరిని క్యాజువలైజ్ చేయరాదని కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హరిత భయ ప్రొడక్ట్స్ కంపెనీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మడిపల్లి మహేందర్ ఉపాధ్యక్షులు మహేందర్,అశోక్, గురు భూషణ్,నాయకులు శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ‘కరీంనగర్ జిల్లా సాహితీ కోశం’ కోసం రచయితల ఆహ్వానం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కొత్త కరీంనగర్ జిల్లా పరిధిలోని కవులు రచయితల సమగ్ర వివరాలతో సాహితీ వాంగ్మయ సూచిని నిర్మాణం చేయడానికి సమకాలీన రచయితల వివరాలను ఆహ్వానిస్తున్నట్లు పుస్తక సంపాదకులు కూకట్ల తిరుపతి తెలిపారు. కొత్త కరీంనగర్ జిల్లా పరిధిలో పుట్టినూరు గల సమకాలీన రచయితల సమగ్ర సమాచారాన్ని కోరారు. కవులు, రచయితలు ఏదేని ఒక ప్రక్రియలో కనీసం ఒక పుస్తకమైన అచ్చేసి ఉండాలి. ఈ వాంగ్మయ సూచి కొరకు రచయిత పేరు, పుట్టిన తేది, పుట్టిన ఊరు, తల్లిదండ్రుల పేర్లు, వృత్తి, ముద్రిత గ్రంథాల పేర్లు అవి అచ్చేసిన సంవత్సరం, ప్రస్తుత నివాసం, చరవాణి సంఖ్యతో పాటు ఒక పాస్ పోర్టుసైజు ఫోటోను ఏప్రిల్ 15 లోగా 9949247591కు వాట్సాప్ చేయగలరు. పుస్తకాలను కూకట్ల తిరుపతి ఇ.నం. 2-3-207/2/4/-/1, వాసుదేవ కాలని, రోడ్ నంబరు 7, కట్టరాంపూర్, కరీంనగర్-505001 చిరునామాకైన తపాల ద్వారా పంపగలరు. జిల్లాకు చెందిన సమకాలీన రచయితల సమగ్ర వివరాలతో వెలువరించే “సాహితీ కోశం” భవిష్యత్ తరాల కోసం ఒక దిక్సూచిలా ఉపయోగపడుతుంది. ఈ బృహద్గ్రంథం సాహితీ పరిశోధకులకు, ఉద్యోగార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని కరీంనగర్ జిల్లా సాహితీ కోశం పుస్తక సంపాదకులు కూకట్ల తిరుపతి తెలిపారు.

## చెత్త వాహనాలను అడ్డుకున్న వరసిద్ధి వాసులు

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** డంపు యార్డ్ హటావో, కోతిరాంపూర్ బచావో నినాదంతో స్థానిక వరసిద్ధి కాలనీ ప్రజలు, నాయకులు శనివారం రోడ్డెక్కి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉదయం ఏడు గంటల నుంచి 10 గంటల వరకు వరసిద్ధి నగర్ కాలనీవాసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి డంప్ యార్డ్ వద్ద చెత్త తరలింపు వాహనాలను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వరసిద్ధి కాలనీ వాసులు మాట్లాడుతూ ఎండ తీవ్రతతో డంపు యార్డ్ వద్ద నిత్యం మంటలు చెలరేగుతున్నాయని, దట్టమైన పొగతో స్థానిక చుట్టుపక్కల ప్రజలు, కాలనీవాసులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తెలిపారు. సరిగా ఊపిరి తీసుకోలేక అనేకమంది అస్వస్థత గురవుతున్నారని, ముఖ్యంగా శ్వాసకోశ వ్యాధుల తో అనారోగ్య బారిన పడుతున్నారని తెలిపారు. డంపు యార్డ్ సమస్య పరిష్కారం కోసం అఖిలపక్షాన్ని ఏర్పాటుచేసి తగిన




కార్యాచరణతో పోరాట కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# పారిశుధ్య కార్యక్రమాల్లో గంగవ్వ

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ నగరపాలక సంస్థ పారిశుధ్య విభాగం కార్యక్రమాల్లో యూటూబ్ స్టార్ గంగవ్వ, రాజు భాగస్వాములయ్యారు. కరీంనగర్ నగరంలో శనివారం కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్‌తో కలిసి గంగవ్వ, రాజు నగరపాలక సంస్థ చేపట్టే పారిశుధ్య కార్యక్రమాల ప్రాంతాలను సందర్శించారు. నగరంలోని లక్ష్మీనగర్, రాంనగర్, హౌజింగ్ బోర్డు లాంటి ప్రాంతాలలో కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ తో కలిసి పర్యటిస్తూ.. పారిశుధ్య పనులను స్వయంగా వీక్షించారు. మొదటగా పలు కాలనీలలో నివాస గృహాలను సందర్శించి... తడి చెత్త పొడి చెత్త వేరు చేసే పద్దతిని పరిశీలించి... తడి పొడి చెత్త వేరు చయడం పై పలువురికి గంగవ్వ అవగాహన కల్పించారు. అంతే కాకుండా నగరంలో కార్మీకులు చేస్తున్న పరిశుభ్రత పనులు, సోర్స్ లెవల్ సెగ్రిగేషన్, స్వచ్ఛ్ ఆటోల ద్వారా చెత్త సేకరణ పద్దతిని వీక్షించారు. స్వచ్ఛ ఆటోల్లో చెత్తను వేరు చేసి తరలించే పద్దతిని స్వయంగా పరిశీలించారు. అనంతరం హౌజింగ్ బోర్డులోని నగరపాలక సంస్థ రీసోర్స్ పార్కును సందర్శించి... డీఆర్ సీసీ సెంటల్ ను పరిశీలించారు. డీఆర్ సీసీ సెంటర్, ట్రిబులార్ సెంటర్లలో పొడి చెత్త ను డబ్బాలను, అట్ట మక్కలు, పేపర్లు, వేరే ఇతర వస్తువులను సపరేట్ చేస్తున్న పద్దతిని పరిశీలించారు. కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ నగరపాలక సంస్థ ద్వారా పారిశుధ్య విభాగంలో ప్రతి రోజు చేసే పరిశుభ్రత పనులు, స్వచ్ఛ్ సర్వేక్షన్ ర్యాంకింగ్, సెగ్రిగేషన్, కంపోస్టింగ్ తయారీ తదితర కార్యక్రమాల పై గంగవ్వ రాజులకు వివరించారు. ఈ సందర్భంగా యూట్యూబ్ స్టార్ గంగవ్వ మాట్లాడుతూ.. ప్రజలు నగరాన్ని పరిశుభ్రంగా చూస్కుంటూ పలు రకాల వ్యాదులకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమం లో అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్, ఎన్విరానైంటల్ ఇంజనీర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ప్రాధాన్యత లేకుండా పోతున్న ప్రభుత్వ శిక్షణ శిబిరాలు

**కరీంనగర్ టౌన్, ఎలగందుల టైమ్స్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యాసంస్థలను భాలోపేతం చేయడానికి అహర్నిశలు ప్రయత్నాలు చేస్తుంటే కరీంనగర్ జిల్లా పాలన అధికారులు మాత్రం ప్రైవేట్ కళాశాల, పాఠశాలలో శిక్షణ శిబిరాలు,, క్రీడా ఉత్సవాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల, ఉత్సవాలకు ,పోటీలకు అతిథులుగా వెళ్లి ప్రవేట్ విద్యా సంస్థలను ప్రోత్సహించడంపై ఇంత ఆసక్తి చూపడం వెనుక ఆంతర్యం ఏమిటని బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సిరిశెట్టి. రాజేష్ గౌడ్ ఒక ప్రకటనలో ప్రశ్నించారు. పారమిత విద్యాసంస్థల తోని ఇంగ్లీష్ టెట్ హెడ్, ఆల్ ఫోర్స్ తోని మ్యాస్ సైన్స్, ఒలంపియాడ్, ప్రోగ్రాం కాంటాక్ట్స్ పై కురిక్యాలలో ప్రభుత్వ స్కూల్ విద్యార్థులు వచ్చి ప్రైవేట్ విద్యాసంస్థల లో ఉచిత కోచింగ్ లా పేరుతో విద్యార్థులకు సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తూ, ప్రభుత్వ విద్యా వ్యవస్థలను అతలాకుతలం చేయడం సారి కాదు అని అన్నారు . ఈ ఉచిత కోచింగ్ ల వలన ఇకపైన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరే అవకాశం తక్కువ అవుతాయని. జిల్లా ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈ ఉచిత సమ్మర్ క్యాంపులను ప్రభుత్వ పాఠశాలలలో మాత్రమే నిర్వహించాలని కోరారు.



# రష్మితను అభినందించిన పురుమల్ల

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామానికి చెందిన వేముల రష్మిత 10వ తరగతి వరకు దుర్శేడ్ జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల లో చదివి ఇంటర్మీడియట్ ట్రినిటీ కళాశాల లో చదివి 1000 మార్కుల గాను 995 మార్కులు (ఎంపీసి) రాష్టం లోనే ద్వితీయ స్థానం సాధించడంతో వేముల రష్మిత ను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ శనివారం శాలువా తో సత్కరించి మిఠాయి తినిపించి అభినందించారు. రష్మిత కు భవిష్యత్తులో ఎలాంటి సహాయ సహకారాలు అవసరమున్నా తాను అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ దుర్శేడ్ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర హరీష్ గౌడ్, దుర్శేడ్ మాజీ సర్పంచ్ గాజుల అంజయ్య, మండల ఉపాధ్యక్షులు పాలకుర్తి లక్ష్మణ్ గౌడ్, నేషనల్ అవార్డు గ్రహిత గాలిపెల్లి రవీందర్,కాంగ్రెస్ నాయకులు గాజుల శివ, లచ్చయ్య, అనిల్, చామనపల్లి మల్లేశం మరియు వేముల రామకృష్ణ గ్రామప్రజలు అభినందించారు.



# పురుమల్ల తప్పేమీ లేదు

**కరీంనగర్,ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి పురుమల్ల శ్రీనివాస్ డీసీసీ సమావేశంలో చేసిన తప్పేమీ లేదని.. కావాలని ఆయనను ఇబ్బంది పెట్టడానికే దాడి చేశారంటూ కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ నేతలు పలువురు స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం కాంగ్రెస్ నేత సర్దార్ అమన్ జిత్ సింగ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్ కు తరలివెళ్ళి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారందరూ ముక్తకంఠంతో పురుమల్లపై జరిగిన దాడిని ఖండించారు. ఈ ఘటనపై విచారణ కోరుతూ బొమ్మ మహేష్ కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకర్గ ఇన్ చార్జి పురుమల్ల శ్రీనివాస్ పై ముఖ్య నేతల సమక్షంలోనే దాడి జరగడం అన్యాయమని.. కావాలని కుట్ర పూరితంగా ఆయనను వేధిస్తున్నారంటూ వారు వాపోయారు. దాడి జరిగిన సమయంలో ఏం జరిగిందో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ కి నేతలు పూర్తి వివరాలు అందించా రు. దీనిపై స్పందించిన పీసీసీ చీఫ్ సానుకూలంగా స్పందించి ఘటనపై విచారణ జరిపి పార్టీ తరఫున తగిన చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు. ఇకముందు ఇలాంటి సంఘటన లు జరగకుండా చూసుకోవాలని .. అందరూ పార్టీ కోసం పని చేయాలని హితవు చెప్పారు. ఇలాంటి దాడులు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.




# నీట్ పరీక్ష కోసం పటిష్ట బందోబస్తు

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించనున్న నీట్ పరీక్ష కొరకు పటిష్ట బందోబస్తుతోపాటు ట్రాఫిక్ బందోబస్తు కూడా ఏర్పాటు చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరగనుంది. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ పరీక్షను సజావుగా నిర్వహించడానికి కరీంనగర్ కమిషనరేట్ నుండి పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయబడ్డాయని పోలీసు కమీషనర్ తెలిపారు. దాదాపు 150 మంది పోలీసు అధికారులను ఈ బందోబస్తు కొరకు కేటాయించామన్నారు. ఏసీపీ మాధవి ని ఈ పరీక్షకు నోడల్ అధికారిగా నియమించామన్నారు. ఫ్రిస్కింగ్ బృందాలు, పెట్రోలింగ్ , ప్రశ్నపత్రాలకు సాయుధ ఎస్కార్ట్, రిసెప్షన్ సెంటర్ వద్ద భద్రత, ట్రాఫిక్ నియంత్రణ మొదలగు బందోబస్తు ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేశామని పోలీస్ కమీషనర్ తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పోలీసు శాఖ తరుపున అవసరమైన అన్ని పటిష్ట చర్యలు చేపట్టామని పోలీసు కమీషనర్ తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షకు హాజరు కావాలని కోరారు.

- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ఫర్ ఉమెన్, ఉజ్వల పార్క్, కరీంనగర్.
- గవర్నమెంట్ ఎస్సార్ఆర్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల, కరీంనగర్.
- గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఫర్ ఉమెన్, కాశ్మీర్‌గడ్డ, కరీంనగర్.
- తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఎదురుగా: ఈనాడు కార్యాలయం, అలుగునూర్ గ్రామం.
- పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ, ఎదురుగా: ఈనాడు కార్యాలయం, అలుగునూర్.
- తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ (బాలురు-1), విఐటిఎస్ ఇంజనీరింగ్ కళాశాల క్యాంపస్, బొమ్మకల్, కరీంనగర్.
- టీజీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ ఫర్ గర్ల్స్, శాంతి నగర్. 7 పరీక్ష కేంద్రాలలో మొత్తం 2,975 మంది విద్యార్థులు హాజరుకానున్నారన్నారు.




గుండె సమస్యలతో బాధపడుతున్నారా
24 గంటల కార్డియాలజీ సేవలు మన కరీంనగర్ లో
ఛాతీ నొప్పి లేదా శ్వాస ఆడకపోవడం
అధిక రక్త పోటు
అధిక కొలెస్ట్రాల్
వికారం , అజీర్ణం & గుండెలో మంట
తల తిరుగున్నట్లు
గొంతు లేదా దవడ నొప్పి
HELPLINE
9985 104 108
కరీంనగర్
సివిల్ హాస్పిటల్ ప్రక్కన
FORTUNE
MEDCARE HOSPITAL
Ray of HOPE